పెద్దదర్గాను సందర్శించిన సినీ నటులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని పెద్ద దర్గాను సినీ నటులు మధునందన్, జబర్దస్త్ వాసు మంగళవారం సందర్శించారు. సంప్ర దాయ ప్రకారం దర్గా ముజావర్లు వారికి స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కడపకు షూటింగ్ నిమిత్తం వచ్చామని పేర్కొన్నారు. పవిత్ర దర్గా ను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మధునందన్, వాసు

జాప్యమేల!

'అన్నమయ్య' పునరుద్ధరణకు నిరీక్షణ

రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన

20 రోజులుగా పరిశీలనే!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య రిజర్వాయర్ పునరు ద్ధరణకు జాప్యం తప్పడం లేదు. గత నెల 17న రివర్స్‌టెండర్ నిర్వహణకు జిల్లా నీటి పారుదల శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిపింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 20 రోజులకుపైగా పరిశీలన చేస్తున్నామనే పేరుతో కాలయాపన చేయడంలోని మతలబేమిటో తెలియడం లేదు. 2021 నవంబర్ 19, 20 తేదీల్లో జవాద్ తుఫాన్ ధాటికి అన్నమయ్య మట్టికట్ట పూర్తిగా తెగడంతో నామరూపాలు లేకుండా పోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి నేటి వరకు అన్నమయ్య పునద్ధరణకు సంబంధించిన సాంకేతిక అంశాల నివేదికను ఇరిగేషన్ విజయవాడకు చెందిన హైడ్రాలజీ, డిజైనింగ్, గేట్ల పెంపు, నీటి విడుదల సామర్థ్య పెంపు వంటి ఇతర విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిపుణులు పలుమార్లు పరిశీలించిన సంగతి తెలిసిందే. వీరితోపాటు అనేక వడపోతల ఓ ప్రయివేటు ఏజెన్సీ సహా యంతో ప్రతిపాదనలు తయారు చేయించారు. 100 ఏళ్లలో ఏటా బహుదాకి వచ్చే వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని కాంక్రీట్ డ్యామ్‌ను నిర్ణయించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన జీవోను జారీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం గత డిసెంబర్ మూడవ వారంలో టెండర్లు పిలిచింది. ఇందులో రాఘవ, రాజరాజేశ్వరి కాంట్రాక్టు సంస్థలు టెండర్లలో పాల్గొనడం తెలిసిందే. ఈ ఏడాది జనవరి 17న రివర్స్ టెండర్లను నిర్వహించనున్నట్లు పేర్కొనడం తెలిసిందే. కానీ జనవరి 17 నుంచి నేటి వరకు రివర్స్‌టెండరింగ్ దశను దాటలేదు. రివర్స్ టెండరింగ్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం సిఒటి విభాగానికి పంపించాల్సి ఉన్నట్లు సమాచారం. సిఒటి ఆమోదం అనంతరం ఎంపికైన సంస్థతో అగ్రిమెంట్ కుదుర్చుకుని పనుల్ని గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పరిశీలనకు ఏడాదికిపైగా సమయం తీసుకుంది. టెండర్ల నిర్వహణకు నెలల తరబడి సమయం తీసుకుంటే నిర్మాణానికి ఎంత సమయం తీసుకుంటుందో సూపరింటెండెంట్, చీఫ్ ఇంజినీరింగ్ అధికారులకే తెలియాల్సి ఉంది. ఏదేమైనా ప్రాజెక్టు నిర్వహణలో అధికారుల వైఫల్యం, ప్రకృతి ప్రతాపం చూపించిన సంగతి తెలి ిసిందే. ప్రాజెక్టు పునరుద్ధరణలోనూ జిల్లా, రాష్ట్రఉన్నతాధికారుల పరిశీలన చేస్తున్నామనే పేరుతో కాలయాపనతో ప్రాజెక్టు పునరుద్ధరణ ప్రక్రియ అప హాస్యం పాలవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా జిల్లా నీటి పారుదల శాఖ అధికారుల పరిశీలన చేస్తున్నామనే పేరుతో నెలల తరబడి కాలయాపన చేయకుండా, పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ వి.విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో జిల్లా వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సం బంధితాధికారులను ఆదేశిం చారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో విద్యా ప్రమాణాల పెంపు, మనబడి 'నాడు నేడు' ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పదవ తరగతి సిలబస్ త్వరితగతిన పూర్తి చేసి రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అదనపు క్లాసులను కూడా తీసుకోవాలన్నారు. పరీక్షా ఫలితాల్లో వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అలాగే పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఆరోగ్య స్థితి, ఎత్తు, బరువు ప్రమాణాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య భద్ర తపై ప్రత్యేక దృష్టి సారి ంచిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. రెండవ దశ నాడు నేడు పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలుంటే సంబంధిత అధికా రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్య క్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష పీడీ అంబవరం ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివా సులరెడ్డి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఇఇ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మండల ఇంజినీర్లు, విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సమగ్ర శిక్ష కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

వంతెనలు నిర్మించే వరకూ పోరాటం ఆగదు

కడప అర్బన్ : నగరంలోని బుగ్గ వంక సుందరీకరణలో భాగంగా రెండు అతి పురాతనమైన బ్రిడ్జిలను తొలగించారని వీటిని సాధించేవరకు పోరాటం ఆగదని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం గుర్రాలగడ్డ వద్ద ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మురాదియనగర్‌లోని షహ్మీరియ మస్జిద్ నుంచి గుర్రాలగడ్డ కు, గుర్రాలగడ్డ నుంచి చౌటుపల్లె, నబి కోట, మురిదియ నగర్ ప్రాంతాలను కలుపుతూ ప్రజలు మార్కెట్ వెళ్లడానికి అనువుగా ఉన్న బ్రిడ్జిని తొలగించారని చెప్పారు. బాలికల జూనియర్ కళాశాలకు విద్యార్థినులు వెళ్లేందుకు వీలుగా ఉండేదని చెప్పారు. సులువుగా నడుచుకుంటూ కళాశాల వెళ్లడానికి అనువైన మార్గంగా ఉండేదని తెలిపారు. మరో బ్రిడ్జి నాగరాజుపేట లోని బాదుల్లా సాహెబ్ మకాన్ నుంచి పాత లా కాలేజీ వీధి వరకు కలుపుతూ ఉండేదని పేర్కొన్నారు. ఈ రెండు బ్రిడ్జిలు రాకపోకలకు సౌకర్యంగా ఉండేవని తెలిపారు. బ్రిడ్జిలు లేని కారణంగా ప్రజలు కష్టాలుపడడమే కాకుండా రోజువారీ జీవితంలో ఖర్చు విపరీతంగా పెరిగిందని చెప్పారు. ఇక్కడి ప్రజల సత్వర అవసరం నిమిత్తం బ్రిడ్జిలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరిప్రసాద్, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, నగర కార్యదర్శి వెంకట శివ, నాయకులు చంద్రారెడ్డి, ఓబులేసు, బాదుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీనివాసులు, బిఎస్‌పి గుర్రప్ప, ఎన్ఆర్‌సి కన్వీనర్ బాబు, జనసేన గౌస్, లోక్‌సత్తా దేవర కృష్ణ, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

'ప్రజ్ఞా వికాసం'ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

కడప అర్బన్ : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి లక్ష్మణ రావ్ పర్యవేక్షణలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రజ్ఞా వికాసం పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్. ఆర్. నాయక్, సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ పరీక్షను ఈనెల 20న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్ష 100 మార్కులకు ఉంటుందని ప్రశ్న పత్రంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలుంటాయని పేర్కొన్నారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.30 చెల్లించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, బుక్కే సురేష్ నాయక్, నగర నాయకులు మోహన్ పాల్గొన్నారు. వివరాలకు 9502208191, 8500303143,9666015094,9493579303లలో సంప్రదించాలన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన ఆకేపాటి శ్రియ

కడప అర్బన్ : జాతీయస్థాయిలో ఇటీవల నిర్వహించిన జెఇఇ మెయిన్స్ తొలివిడత ఫలితాలలో నగరానికి చెందిన ఆకేపాటి శ్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎన్‌టిఎ స్కోరు 99.9796603 సాధించారు. శ్రియ ప్రస్తుతం హైదరాబాదులోని మాదాపూర్‌లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. నగరంలోని ఎర్రముక్కపల్లె వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, చప్పిడి సుభాషిని ద్వితీయ కుమార్తె. తల్లిదండ్రులు నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

ప్రచారకుడిగా మారిన ఆర్‌జెడి : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపు కోసమే ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డిని రాజకీయ బదిలీ చేసి ఎన్నికల ప్రచారకుడిగా ప్రతాపరెడ్డి ఎఫ్ఎసి పేరుతో పోస్టింగ్ వేయించుకున్నారని, ఆర్‌జెడి కార్యాలయాన్ని వైసిపి ఎంఎల్‌సి కార్యాలయంగా మార్చారని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌జెడి ధన బలం, అధికార బలం వాడుకుని ఒక పార్టీ రాజకీయ నాయకుడిగా అవతారం ఎత్తడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. మార్చిలో నిర్వహించబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల నేపథ్యంలో ఆర్‌జెడి, డిఇఒలు వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం తెర వెనుక కృషి చేయడం దారుణమన్నారు. ఒకవైపు ఇదే అధికారులు నిబంధనలకు అతిక్రమించి పనిచేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతూనే వారే నిబంధనలను అతిక్రమించడం ఏమిటని ప్రశ్నించారు. హెచ్‌ఎంలు, ఎంఇఒలు, డిఇఒల సమావేశాల పేరుతో చాప కింద నీరు లాగా వైసీపీ అభ్యర్థుల ప్రచారాన్ని ఆర్‌జెడి ప్రత్యక్షంగా చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, జగదీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న అఫ్జల్‌ఖాన్

కడప : కడప నగరంలో మంగ ళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఫ్జల్ ఖాన్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో అప్సర సర్కిల్, వై వి స్ట్రీట్ ,సంధ్య సర్కిల్ ,రవీంద్ర నగర్ ప్రాంతాలలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో స్వయంగా అఫ్జల్ ఖాన్ పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమాలలో అఫ్జల్ ఖాన్ కుమారులు రషీద్ ఖాన్, ఫవాజ్ ఖాన్, ఆబిద్, సాజిద్, అసిఫ్, అబ్దుల్, ఖాజా, ఫైజన్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, అమనుల నాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు.

'జీతాల చెల్లింపులో ఇంత జాప్యమా?'

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయుల నెలవారీ జీతాల చెల్లింపులో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. కడపలోని వివిఆర్ ఎస్‌టియు భవన్‌లో ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన వివిధ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేవలం జీతాల మీద ఆధారపడి, ఎదురు చూస్తున్న ఉద్యోగుల జీతాలు చెల్లింపు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 13 లక్షల మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు, పెన్షనర్లు,కార్మికులు ప్రతినెల జీతాలు,పెన్షన్లు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడటం శోచనీయమని చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి బి.లక్ష్మీరాజ, రూట రాష్ట్ర నాయకుడు హిదయతుల్లా, ఐటా రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షపూరిత ధోరణిని విడనాడి, ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమన్న సంగతి గుర్తెరిగి, వారి సంక్షేమం, సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ సంఘాలు బలపరుస్తున్న, ఉద్యమ నేపథ్యం కలిగిన కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయ, అధ్యాపక లోకం మీద ఉందన్నారు. సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, ఇలియాస్ బాష, రూట జిల్లా అధ్యక్షుడు ఇర్షాద్ అహమ్మద్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

12న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

కడప అర్బన్ : కడప యుటిఎఫ్ భవన్ లో నిర్వహించనున్న ఈనెల 12న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాల కరపత్రాలను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజా మాట్లాడుతూ సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసుకునే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది మండల స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించుకుంటామన్నారు. ఇందులో విద్యారంగ పరిస్థితులను సమీక్షించడంతో పాటు, విద్యా రంగం పట్ల పాలకులు వ్యవహరిస్తున్న విధానాలపై చర్చించి, పాలకులు వ్యవహరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుంటామన్నారు. జిల్లా కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి హాజరవుతారన్నారు. యుటిఎఫ్ నాయకులు, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, జిల్లా కో కన్వీనర్ అయ్యవారురెడ్డి, కరీముల్లా, నాయకులు సి.వి.రమణ, ఎం.బాబు, చెన్నయ్య, సుబ్బారెడ్డి, అస్లాం బాషా, సూర్య కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరించాలి

కలసపాడు : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని ఎంఎల్‌సి డి.సి. గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిత్తారాజమోహన్‌రెడ్డి కల్యాణ మండపంలో సచివాలయ బూత్ కన్వీనర్లు, రథసారుధలక్షు,ఎసిఎస్ మండల కన్వీనర్ల ఆర్గనైజర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ జిల్లాలో పులివెందుల తరువాత బద్వేల్ నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లల్లో సుమారు రూ.500 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇటీవల చెన్నుపల్లి, కలసపాడు, అక్కేరుపల్లి, గ్రామాలలో సిసి రోడ్లు, గిద్దలూరు నుంచి కాశినాయన మార్గమధ్యలో రోడ్డు పనులు చేపట్టామన్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిఇ, ఇఇలను ఆదేశించారు. కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డి, జడ్‌పిటిసి ఎ..గురివిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ ఎస్. సుదర్శన్, ఎంపీపీ, బోధన బోయిన నారాయణ, కొత్తకోట సహకార బ్యాంకు చైర్ పర్సన్, పెద్దిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, రాజుపాలెం సర్పంచ్ సుధా రామ కృష్ణారెడ్డి, మహానందిపల్లి సర్పంచ్ డి. శ్రీనివాసులు రెడ్డి కలసపాడు సర్పంచ్ సర్పంచ్ శివలీల, రాంబాబు, ఎంపిటిసి షరీఫ్, రామాపురం సర్పంచ్ ఎన్. వెంకటయ్య, బాలుడు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జె సింగరయ్య, తంబళ్లపల్లె సర్పంచ్ ఓ. సంజయ్ రాజు, తెల్లపాడు సర్పంచ్ ఓ. జయన్న, మాజీ సర్పంచులు బి , బాల వెంకట్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎంపిటిసి రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి డి.సి.గోవిందరెడ్డి

నేడు భూమి కోసం జిల్లా సదస్సు

కడప అర్బన్ : పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని బుధవారం నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. శివకుమార్, వి. అన్వేష్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, జిల్లా భూ పోరాట సాధన కమిటీ కన్వీనర్ బి. నారాయణ హాజరవుతున్నారన్నారు. జిల్లాలో లక్ష ఎకరాలు అన్యా క్రాంతమైన అసైన్డ్ భూములు తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదల సాగులో ఉన్న భూములు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారని పేర్కొన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. అసైన్డ్ భూములపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ధర్మాన ప్రసాద్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గండికోట, సోమశిల గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్లకు భూసేకరణలో నష్టపోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టపకారం పరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ భూములకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని పేర్కొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : జడ్జి

కడప : లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్‌ఎస్‌ఎ సెక్రటరీ ఎస్. కవిత అన్నారు. టెలి లా యాప్ ద్వారా కేసులు రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు. మంగళవారం మరియాపురం, వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతకు స్వయం ఉపాధి అందుతుందని, యువత తమకు ఆసక్తిగల రంగాలలో శిక్షణ తీసుకొని ముందుకు వెళ్తే ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అనంతరం వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని ఉచిత న్యాయ సాయం గురించి తెలియజేశారు. కార్యక్రమాలలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్, బిషప్ గాలి బాలి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటసుబ్బయ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

రూ.1.05 కోట్ల వరకు రుణం మంజూరు

ప్రచార వారోత్సవాలను ప్రారంభిస్తున్న జనరల్ మేనేజర్

కడప : కెనరా బ్యాంకులో ఒక వ్యక్తికి గరిష్ఠంగా రూ.కోటి ఐదు లక్షల వరకు బంగారుపై రుణాలు చేస్తామని జనరల్ మేనేజర్ కె. కళ్యాణి అన్నారు. మంగళవారం కెనరా బ్యాంక్ గోల్డ్ లోన్ ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక గ్రాముకు అత్యధికంగా రూ 4200 వరకు రుణం సులువుగా, వేగంగా తక్కువ వడ్డీ రేటుతో మంజూరు చేస్తున్నామన్నారు. కస్టమర్లకు సులభంగా ఉండేందుకోసం ఆన్‌లైన్లఓ దరఖాస్తు చేసుకునేందుకు కెనరా బ్యాంకు వీలు కల్పించిందన్నారు. అకౌంట్ లేనివారికి వెంటనే చేయించి రుణం మంజూరు చేస్తామనాన్రు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు కడప రీజనల్ మేనేజర్ మురళీమోహన్, డివిజనల్ మేనేజర్లు ఎం.వి. సాయినాథ్, పి. సంతోష్ కుమార్, కడప ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అఖిల భారత సదస్సులో 'రిమ్స్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న రిమ్స్ ప్రిన్సిపల్

కడప సిటీ : అఖిలభారత ఫిజీషియన్ సదస్సులో కడప రిమ్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జనవరి 26, 29 తేదీల్లో గాంధీనగర్ అహ్మదాబాద్ గుజరాత్‌లో నిర్వహించిన మెడికల్ నేషనల్ కాన్ఫరెన్స్‌లో దాదాపు 1000 మంది హాజరయ్యారు. ఇందులో 'డాక్టర్ అనిల ప్రియదర్శిని సమ ర్పించిన 'కాలేయ వ్యాధులలో మెదడు సంబంధిత ఇబ్బందులకు జింక్ లోపం' ఎలా తీవ్రం చేస్తుందో తెలియజేసిన పత్రానికి ప్రథమ బహుమతి లభించింది. అలాగే డాక్టర్ మనుషా పరిశోధించిన 'ఆటో ఇమ్యూన్ పాలీ ఎండోక్రైన్ సింద్రోమ్ నాలుగో రకం అయి ఉండ వచ్చా?' అనే పరిశోధనా పోస్టర్‌కు ప్రథమ బహుమతి లభించింది. కడప మెడికల్ కళాశాల పీజీ విద్యార్థులు రెండు విభాగాలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ బహుమతి గెలవడం గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సురేఖ హర్షవ్యక్తం చేశారు. మెడిసిన్ విభాగాధిపతి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సందె పోగు లక్ష్మీబాయి మార్గదర్శకత్వంలో విజయం సాధించారని చెప్పారు. 'డాక్టర్ ఎం. అనిల ప్రియదర్శిని, డాక్టర్ వై. మనుషా' లను మెడికల్ కళాశాల ఆచార్యులు, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమాలకు డాక్టర్ బత్తల. బాలసుబ్రమణ్యం అసోసియేట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ గారు అకాడమిక్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు.

'పది' మెటీరియల్ పంపిణీ

కడప అర్బన్ : నగరపాలక పరిధిలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక మెటీరియల్ అందించారు. మంగళవారం నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్‌లో 25వడివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ మెటీరియల్ అందజేశారు. 258 మంది విద్యార్థులకు ప్రేరణ మెటీరియల్ అందించామని హెచ్‌ఎం చెప్పారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు సింధు, పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సురేష్, అనిల్, సిఆర్‌పి కృష్ణ రావు, 25వ డివిజన్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రవళిక, మహిళా సంరక్షకురాలు శాంతి పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఈనెల 21న ప్రభుత్వమే నిర్వహించాలని తెలుగుబాషా వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగరంలోని కోటిరెడ్డి కూడలిలో ఉన్న మొల్ల విగ్రహానికి, కలెక్టర్ విజయరామరాజుకు హనుమంతరావు, మొల్ల సాహితీపీఠం మహిళా కార్యదర్శి స్వర్ణలత, కార్యవర్గ సభ్యుడు నజీర్ తో కలసి వినతి పత్రాలు సమర్పించారు. సాహితీవేత్త గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని ప్రాధాన్యతనూ కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. జిల్లా కేంద్రమైన కడపలో తెలుగుతల్లి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. మాతృభాష కోసం కృషి చేస్తున్న భాషాప్రియులను 21న సత్కరించాలని కోరారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి

కడప అర్బన్ : సంఘంలోని ప్రతి కార్యకర్తా సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన క్యాదర్శి పాలెం మహేష్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని యుటిఎఫ్ భవనంలో చింతకొమ్మదిన్నె మండల కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల, విద్యారంగా సమస్యలపై నిరంతరం యుటిఎఫ్ పోరాటం చేస్తుంటుందని తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా పి. కేదార్‌నాథ్, అధ్యక్షులుగా కె. శ్రీకాంత్, సహాధ్యక్షులుగా ఎం. పవన్‌కుమార్, ప్రత్యూష, ప్రధాన కార్యదర్శిగా ఎం. నాగిరెడ్డి, కోశాధికారిగా బి. వెంకటరమణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పి. శ్రీధర్ మూర్తి, పి. చంద్రశేఖర్, మండల కౌన్సిలర్లుగా ఎస్. రియాజ్ బాషా, వెంకట రమణయ్య, రాయప్పరాజు, ఖాదర్ బాషాను నియమించారు.

నిధులు కేటాయించాలని 8న ధర్నా

కడప అర్బన్ : క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. పి. సురేష్ తెలిపారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్ ఏర్పడి దాదాపు నాలుగేళ్లవుతున్నా కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా లేకుండా నిధులు మళ్లించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చిల అభివృద్ధికి నిధులు లేవన్నారు. కార్పొరేషన్‌కు రావాల్సిన నిధులకోసం ఎన్ని పోరాటాలు చేయడానికైనా సిద్ధమని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర బిసి సాధికారిత కన్వీనర్ యాటగిరి రామ్ ప్రసాద్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్, ఎస్‌టి సెల్ నగర అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి ముని, గోవర్ధన్ గవర్దన్, ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బరాయుడు, కడప పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

'సుకన్య' పథకాన్ని ఉపయోగించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎడి సురేష్ కుమార్

కడప అర్బన్ : సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఉపయోగించుకునేలా చూడాలని కర్నూలు పోస్టల్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రధాన తపాల కార్యాలయంలో సుకన్య సమృద్ధి ఖాతాల అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. దాదాపు 100మంది బ్రాంచ్ పోస్తమస్టర్స్, పోస్ట్‌మ్యాన్లు, సిబ్బంది హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ ఈ నెల 10లోగా ఖాతాలు ఓపెన్ చేసి కడప డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమానికి పోస్టల్ ఎస్‌డిఎం షేక్. గౌస్ ఆజా అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథి గా న్యామతుల్లా, విజయ భాస్కర్, రామసేకర్ రెడ్డి బాష, శ్రీహరి ప్రసాద్, పోస్ట్మాస్టర్ సునీత దేవి, పిఎల్ఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మున్నాఫ్, ఎంఇ వీరశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ : డిఎంహెచ్ఒ

చెన్నూరు : గర్భిణులు, బాలింతలుపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలోని పిహెచ్‌సిలో ఆశాడే సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలింతలు, గర్భిణులు ప్రమాద లక్షణాలు కలిగి ఉన్న వారి పట్ల, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారికి సుఖ ప్రసవానికి సంబంధించి ఏ విధమైన చర్యలు చేపట్టాలి , వారికి ఏయే పోషకాలు అందించాలి వంటి విషయాలపై తెలియజేశారు. సమయానికి అన్ని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్లు సిబ్బంది ఆయా గ్రామాలను సందర్శించి గర్భిణులకు బాలింతలు, ప్రజలకు బీపీ ,షుగర్ వంటి వాటిపై వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని తెలియజేశారు,

డ్రోన్ ద్వారా భూ సర్వే

చెన్నూరు : వైస్సార్ జగనన్న భూ ర క్ష భూ రీ సర్వే డ్రోన్ ద్వారా నిర్వహించామని మండల సర్వేయర్ సోమశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు ఎల్లమ్మ కాలనీ లో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పర్యవేక్షణలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న భూ రక్ష , భూ రీ సర్వే ద్వారా చెన్నూరు గ్రామ గ్రామ పొలాల్లో 14 వందల 67 ఎకరాల 19 సెంట్లల్లో నిర్వహిస్తామని చెప్పారు. ఇక్కడ రైతులకు సంబంధించి సుమారు 675 ఖాతాలు, 494 సర్వే నంబర్లు ఉన్నాయని ఆయన అన్నారు. సర్వే కార్యక్రమాన్ని సర్వే ఆఫ్ ఇండియా పైలట్ ప్రసాద్(డ్రోన్) ఆధ్వర్యంలో చేపట్టారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌విఎస్ ఆర్, వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, విఆర్ఒలు పాల్గొన్నారు.

మురుగునీరు వెళ్లేందుకు చర్యలు

కడప అర్బన్ : దేవుని కడప, పాత కడప ప్రాంతంలో మురుగునీరు సజావుగా వెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు. మంగళవారం ఒకటవ డివిజన్ పాత కడప, దేవుని కడప ప్రాంతాలను అధికారులు, కార్పొరేటర్ చెన్నయ్య తో కలిసి తనిఖీ చేశారు. దేవుని కడప గుడి వెనక ఉన్నటువంటి డ్రైన్‌లో మురుగునీరు సజావుగా వెళ్ళేందుకు కల్వర్టు నిర్మించాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు.డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి సిల్ట్ తీసివేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాత కడపలో ఉన్న మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అయోడిన్ ఉప్పు ఆరోగ్యానికి శ్రేయష్కరం

ప్రజాశక్తి - ఖాజీపేట

అయోడిన్ ఉప్పు ఆరోగ్యానికి శ్రేయష్కరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.నాగరాజు సూచించారు. స్థానిక పిహెచ్సిలో మంగళవారం వైద్యురాలు ఎస్.ముబీనా అధ్యక్షతన ఆశా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా నాగరాజు మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు తీసుకోవడం వల్ల పసి పిల్లల్లో శారీరక, మానసిక, ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు. అయోడిన్ మన శరీరానికి కావలసిన ఒక సూక్ష్మ పోషకమని తెలిపారు. మాతశిశు సంరక్షణ గురించి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాజా, కె.ఎస్.వి ప్రసాద్. డిప్యూటీ పారా మెడికల్ అధికారి వీరభద్రయ్య, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్ఒ వెంకట సుబ్బమ్మ, ఆశా నోడల్ అధికారి అరుణకుమారి, సూపర్వైజర్స్ సునీల్ కుమార్, కృష్ణప్రియ, యంఎల్హెచ్పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సుధీర్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

మాట్లాడుతున్న కౌన్సిలర్ శ్రీరాములు చిన్న నాగన్న

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ శ్రీరాములు చిన్న నాగన్న పేర్కొన్నారు. స్థానికంగా మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొందరి చెప్పుడు మాటలు విని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డిని తప్పుగా భావించి గతంలో మాట్లాడానని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో నాపై నమ్మకం ఉంచి నన్ను 8వ వార్డు కౌన్సిలర్‌గా ఎమ్మెల్యే గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్యే పెద్ద మనసుతో తనను క్షమించాలని కోరారు. 2024ఎన్నికల్లో తమ వర్గం వారందరూ కృషి చేసి ఎమ్మెల్యే అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి గడపకు తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాటుపడుతున్నారని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు.

వేల్పుల గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అధికారులతో మాట్లాడుతున్న రాము

వేల్పుల గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వైసిపి ఎన్నికల పరిశీలకుడు రామలింగారెడ్డి (రాము) తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సువర్ణ పాలనని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొ న్నారు. వేముల మండలం వేల్పుల గ్రామంలో మంగళ వారం ఆయన అన్ని శాఖల అధికారులతో కలిసి సిఎం అందిస్తున్న నవరత్న పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, వాలంటీర్లు, సర్పంచు నిర్మల, ఎంపిటిసి బాబాజాన్, డిఇ రవిచంద్రారెడ్డి, ఎఇ సుకుమార్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో సహకార సొసైటీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి అందుబాటులో ప్రొద్దుటూరు సెంట్రల్ కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ ఉండేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. నూతన పాలకవర్గ సభ్యులకు మంగళవారం డిక్లరేషన్ ఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గంలో 12 మంది సభ్యులుకాగా, వైసిపికి చెందిన 10 మంది డైరెక్టర్లుగా ఏకగ్రీకవమయ్యారని, ఇరువురు ఇతర సొసైటీల నుండి ప్రతినిధులుగా ఉంటారన్నారు. ప్రజలు ఆర్థికంగా కొంత ఎదిగిన తర్వాత ఈ సొసైటీ అవసరంలేకుండా పోయిందన్నారు. పాలక వర్గం నుండి ఈనెల 13న కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు. గజ్జల కళావతిని చైర్మన్‌గా ఎన్నుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు మహిళలకు పట్టం కడతామన్నారు.

ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలి : 'పుట్టా'

ప్రజాశక్తి - ఖాజీపేట

రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని నాగసానిపల్లె పంచాయతీలో మంగళవారం ఆయన ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, నాయకులు సందుల నాగశివారెడ్డి, కొత్తూరు ఉపసర్పంచు ముత్తూరు రమణ, తుట్టె రాము యాదవ్, రామానాయుడు, గోవిందు సుబ్బయ్య, పల్లె గంగాధర్, నక్క వెంకటసుబ్బయ్య యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ పరీక్షకు అరబిందో విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరుకు చెందిన ఆరబిందో పాఠశాలకు చెంది 6వ తరగతి విద్యార్థిని పగడాల శివశ్రీమహాలక్ష్మి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి, తిరువనంతపురంలో జరిగే జాతీయస్థాయి వివియం క్యాంపునకు ఎన్నికైనట్లు వివియం కో-ఆర్డినేటర్ జయభారత్‌రెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వం, విజ్ఞానమండలి సంయుక్తంగా నెల్లూరులో నిర్వహించిన దేశంలో అతిపెద్దదైన సైన్స్ టాలెంట్ పరీక్ష 'విద్యార్థి విజ్ఞాన మంతన్ (వివియం) రాష్ట్రస్థాయి పరీక్షలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థినిని పాఠశాల అధ్యక్షుడు వంకదార వీరభద్రయ్య, ప్రదానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, వివియం సెల్ ఉపాధ్యాయులు కళ్యాణి, నవ్యశ్రీ, సిబ్బంది అభినందించారు.

నిబంధనలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే శ్రేయష్కరమని అర్బన్ సిఐ రాజు సూచించారు. మంగళవారం రోడ్డు ప్రమాద నివారణపై స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్లలో ప్రయాణించే ప్రయాణికులు సీటు బెల్టు ధరించాలని సూచించారు. పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఆయన కోరారు.

ఏజెంట్లకు, పాలసీదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఏజెంట్లకు, పాలసీదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని లియాఫీ జమ్మలమడుగు అధ్యక్ష, కార్యదర్శులు శివరామిరెడ్డి, గురుశేఖర్ తెలిపారు. పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో ఢిల్లీలో జరగబోవు ఆల్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ బాడీ మీటింగ్ నిర్వహిస్తున్నారని, దాన్ని జయప్రదం చేయాలన్నారు. ఎల్.ఐ.సి సంస్థ ఏజంట్ల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పాలసీదారులకు జిఎస్టి రద్దు చేయాలని కోరారు. పాలసీపై తీసుకునే వడ్డీరేట్లు తగ్గించేలా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. సమావేశంలో జమ్మలమడుగు లియాఫీ ట్రెజరర్ గోపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగనబోయిన రాధాకృష్ణ, ఓం నమశ్శివాయ, విశ్వేశ్వరయ్య, జింక శేఖర్, ఏజెంట్స్ పాల్గొన్నారు.

అర్బన్ పోలీస్‌స్టేషన్ ప్రారంభమెప్పుడో..!

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అర్బన్ పోలీస్‌స్టేషన్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

స్థానిక తాడిపత్రి రోడ్డులో నూతనంగా నిర్మించిన జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్ ప్రారంభమెప్పుడోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈస్టేషన్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు కావస్తోంది. దాదాపు రూ.3కోట్ల వ్యయంతో అన్ని వసతులతో సుందరంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఉన్న అర్బన్ పోలీస్‌స్టేషన్ కొన్నేళ్లుగా వర్షాకాలంలో ఉరుస్తోంది. దీంతో పోలీసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో నీరు చేరి చెరువును తలపించేలా ఉంటుంది. అప్పటి జమ్మలమడుగు డిఎస్‌పి కోలా కృష్ణన్ భూమిపూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగాయి. ఈ నెల 15న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మండలంలోని సున్నపురాళ్లపల్లెలో ఉక్కు కర్మాగారం పనులను ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారని సమాచారం. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నూతనంగా నిర్మించిన అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

సిఎం జగన్‌చే ప్రారంభిస్తాం

నిర్మాణం పూర్తయిన అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఈనెల 15న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు ఇప్పటికే తీసుకున్నాం. పోలీస్‌స్టేషన్ లోపల ఫర్నిచర్ కూడా సిద్ధంగా ఉంది.

– సదాశివయ్య, అర్బన్ సిఐ

అధికారంలోకొస్తే 6 సూత్రాల పథకం అమలు

ప్రజాశక్తి - వేంపల్లె

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 సూత్రాల పథకాన్ని అమలు చేస్తామని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లెలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులతో ఆయన పార్టీ బలోపేతంపై చర్చించారు. జిల్లా నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కమిటీలు బాగా పని చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు, కడప జిల్లాకు చేస్తున్న అన్యాయంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. రూ.3లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాల మాఫీ అన్నారు. కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయ పథకం ద్వారా నెలకు రూ.6వేలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకహోదా అమలు చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన ఐటిఐ సుధాకర్‌కు తులసిరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సమావేశంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజీర్ అహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉత్తన్న, శివ, చెన్నకేశవ, జానికీరామ్, జయరాముడు, అరిపుల్లా, సత్తార్ పాల్గొన్నారు.

నాయకులతో చర్చిస్తున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

సిబిఎస్ఇ పరీక్షా ఫలితాల్లో 'బీరం' విద్యార్థుల ప్రతిభ

విజేతలను సన్మానిస్తున్న కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సిబిఎస్ఇ పరీక్షాఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తాను చాటారు. పరీక్షలకు 144 మంది విద్యార్థులు హాజరవ్వగా వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని సాత్విక 500 మార్కులుగాను 492 మార్కులు సాధించి 98.4 శాతం ఉత్తీర్ణత సాధించి, ఆలిండియా స్థాయిలో 8వ స్థానంలో, విష్ణువర్దన్ 500 మార్కులుగాను 488 మార్కులతో 97.6శాతంతో రెండవ స్థానం సాధించారన్నారు. దేదీప్య 486 మార్కులతో 97.2శాతంతో మూడో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. పరీక్షకు హాజరైన 23 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు, ప్రతి ఇద్దరిలో ఒకరు 80శాతం మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలన్నారు. రాయలసీమ జిల్లాల్లోనే అత్యధిక మార్కులు సాధించడం గర్వంగా ఉందని కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శ్వేత హర్షం వ్యక్తం చేశారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో కూడా ఘన విజయం

ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ 2023 ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్‌తోనే జెఇఇ మెయిన్స్ 2023 ఫలితాల్లో సంచలన విజయం సాధించి ప్రభంజనాన్ని సృష్టించారు. వి.ఓబుల్ రెడ్డి(99.92శాతం), కె.బాలాజీ (99.14), సి.మహిత్ కుమార్ (98.68), ఆర్.వి.ఎస్.రామరూపేష్(98.67), ఎం.ఆర్.ఎన్.సాయి తేజ(98.61), కె.వేదామృత (98.60), బి.చంద్రమౌళియన్‌రెడ్డి (97.37), కె.మామహేశ్వర్ రెడ్డి (96.99), జె.సురేంద్రరెడ్డి (96.98), వై. శ్రీ లక్ష్మీ నిషిత (96.37), వై.శ్రీనివాస్ (96.23), టి.దేవానంద రెడ్డి (96.17),ఆర్.పూజితరెడ్డి(95.47) మార్కులతో ఆల్ ఇండియా స్థాయిలో ర్యాంకులు సాధించి బీరం శ్రీధర్‌రెడ్డి జూనియర్ కళాశాల విజయపతాకాన్ని అత్యున్నత శిఖరాలలో నిలబెట్టారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయానికి కృషి చేసిన ప్రిన్సిపల్స్, అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

జగనన్న సంక్షేమ పాలనను విస్తరించాలి

- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

జగనన్న సంక్షేమ పాలనను గడప గడపకు విస్తరించేందుకు గృహసారథులు కృషి చేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సూచించారు. స్థానిక వైఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం జగనన్న సచివాలయం, గృహ సారథులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించేలా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పనిచేయాలన్నారు. కొత్తగా సచివాలయ పరిధిలో కన్వీనర్లు, గృహసారథుల వ్యవస్థలను తీసుకొచ్చిన ప్రభుత్వం ప్రజలకు మరింత మేలు చేసేందుకు కార్యాచరణ చేపట్టిందని వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి వైసిపి మరింత బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు యల్లారెడ్డి, ఎంపిపి టి.లక్షుమయ్య, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహసారథుల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, శాంతరాజు, వినయ్‌కుమార్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలోని 12 వ వార్డులో వైస్ చైర్మన్ గైబున్నిసా ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్ కావాలని, ఎక్కడో ఉన్న సెంటర్‌కు పిల్లలు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. శాంతినగర్ ఎస్‌సి కాలనీకి కటికబజార్ అని ముద్రపడిందని, దయచేసి ఇక్కడి నుండి కటిక సెంటర్‌లను తొలగించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, వార్డు ఇన్‌ఛార్జి యూసఫ్, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిరోజు అందుబాటులో ఉంటానని వైయస్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సిఎం క్యాంప్ కార్యాలయంలో అక్కడకు వచ్చిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏదో ఒక సమయంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కానీ, నివాసం వద్ద కానీ అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం వాటిని ఎంపీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అంబవరం వద్ద పెట్రోల్ బంకు ఏర్పాటుకు జాయింట్ కలెక్టర్ సాయి కాంత్‌వర్మ, జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి జి.శ్రీనివాసులు, సర్వేయర్ హరి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. గతంలో ఈ స్థలంలో గృహ నిర్మాణానికి అవసరమైన సిమెంటు దిమ్మెలు, కిటికీలు, వాకిళ్ళు తదితర వాటిని తయారుచేసేవారు. ప్రస్తుతం పనిచేయడం లేదు. ప్రహరీ లోపలి భాగంలో స్థలాన్ని చూశారు. కార్యక్రమంలో తహశీల్దార్ తిరుపతయ్య, ఆర్.అండ్.బి అధికారి సురేంద్రనాథ్‌రెడ్డి, పెట్రోల్ ఐ.ఓ.సి.ఎల్ అధికారి, మండల సర్వేయర్ అధికారిని పాల్గొన్నారు.

మహాశివరాత్రికి అన్ని సౌకర్యాలూ కల్పించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆర్‌డిఒ వెంకటేష్ సూచించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో మంగళవారం డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఒలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఈనెల 18న మహాశివరాత్రి పండుగకు రెవెన్యూ డివిజన్ పరిధిలోని శైవ క్షేత్రాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నీరు, వాహనాల పార్కింగ్, బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - ఖాజీపేట

రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కునవారిపల్లెలో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరం విజయవంతమైంది. కార్యక్రమంలో ఆంజనేయ కొట్టాలు పశువైద్యాధికారి డాక్టర్ బాబు రామచంద్ర పశువులకు వైద్య సేవలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల రైతులు వైద్యుల సూచన మేరకు యాంటీ బయోటిక్స్ వాడాలన్నారు. ప్రస్తుత వాతావరణంలో లేగదూడలకు శీతల గాలులు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎద లక్షణాలు గమనిస్తూ అవి కనబడగానే రైతులు ఎద సూదులు పశువులు ఆసుపత్రిలో వేయించుకోవాలని సూచించారు. పొదుగు వాపు వ్యాధి లక్షణాలు, పశువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.ప్రకాష్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.నాగమణి, ఏటూరు పశు వైద్యాధికారి మునయ్య, జిల్లా ప్రతినిధి అమీర్, కునవారిపల్లె గ్రామ రైతులు పాల్గొన్నారు.

జీతాలు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని ఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బరాజు యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగస్తుడికి జీతాలు సకాలంలో ఇవ్వలేక పోవడంవల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపా ధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్‌లో వారిని కలుపుకొని ఉద్యమం చేపడు తామన్నారు.

ప్రొద్దుటూరు ఎస్‌టిఎఫ్ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక : పట్టణ ఎస్‌టిఎఫ్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా హరిరామకృష్ణ, అధ్యక్షుడిగా వినోద్, ఉపాధ్యక్షులుగా లక్ష్మిచౌడయ్య, రాధాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా జాకీర్, కార్యదర్శులను ఎన్నుకున్నారు.

పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కాంట్రాక్టర్లకు సూచించారు. స్థానిక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జరుగుతున్న చెత్తను సెగ్రిగేషన్ చేయు పనులపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ టౌన్ అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మోడల్ టౌన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ విజయ్ రామరాజు మంగళవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 అంశాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ వివి నరసింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు

ఇళ్లను త్వరగా నిర్మించుకోండి

ప్రజాశక్తి - లింగాల

మండలంలో ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల గ్రామానికి 175 ఇళ్లు మంజూరు అయ్యాయి.. వీటిలో 100 వివిధ రకాల దశలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన ఇళ్ల గురించి లబ్ధిదారుల వద్దకు మండలస్థాయి అధికారులు వెళ్లి ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : 'రాచమల్లు'

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో మంగళవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాచమల్లు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికే తాము ప్రజల వద్దకు వచ్చామని వివరించారు. కార్యక్రమంలో అప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, ఎంపిపి శేఖర్‌యాదవ్, మాజీ ఉప మండల అధ్యక్షుడు రాజారాంరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, వంశీధర్‌రెడ్డి, పూసల సంఘం డైరెక్టర్ వెంకటరమణ, ప్రకాష్‌నగర్ కన్వీనర్ కంభం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బాలాజీ నివాస్, వార్డు మెంబర్లు లక్ష్మీనారాయణరెడ్డి, తాటి లక్ష్మీదేవి, తిరుపాల్‌రెడ్డి, పుల్లయ్య, మాజీ ఎంపిటిసి సత్యం, కొత్తపల్లి పంచాయతీ ముఖ్య నాయకులు, ప్రకాష్‌నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొండాపురం : మండలంలోని దత్తాపురం గ్రామంలో మంగళవారం అన్నెం నాగలక్షుమ్మ, రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్నెం వాసుదేవరెడ్డి ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ స్వరూపిణి, డాక్టర్ శివతేజరెడ్డి కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 250 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 45 మందికి ఆపరేషన్‌లు అవసరం కావడంతో వారిని కడప శ్రీ భారతి హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. అక్కడ ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు డాక్టర్ స్వరూపరాణి తెలిపారు. ఎ.వాసుదేవారెడ్డి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

ప్రశ్నించే గొంతుకలను చట్ట సభలకు పంపుదాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశ్నించే గొంతుకలను చట్ట సభల్లోకి పంపవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో మంగళవారం సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల అధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థులు బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మద్దతుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు ఏరియా ఉపాధ్యక్షులు వీరనాల శివనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ మాట్లాడుతూ రాబోవు పశ్చిమ రాయలసీమ (కడప,కర్నూల్,అనంతపురం) శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ (ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు విజయానికి కృషి చేయాలన్నారు. నిరుద్యోగ పట్టభద్రులు అంతా ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాసు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

నేటి నుంచి నూతన బస్టాండ్‌లోకి బస్సులు

పులివెందుల టౌన్ : నూతనంగా నిర్మించిన వైయస్సార్ బస్టాండ్ టెర్మినల్ నుండి బుధవారం బస్సు సర్వీసులు ప్రారంభమవుతాయని డిపో మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్త బస్టాండ్ నుంచి బస్సులు నడిపే విషయాన్ని ప్రయాణికులు గమనించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్‌టిసి బస్సులో ప్రయాణించి, సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప.

ఐ.పి.నెం. 6/2023

పటాన్ మహబూబ్ ఖాన్, తండ్రి పటాన్ అమీర్‌ఖాన్, వయస్సు 35సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారం, డోర్ నెంబర్.11/224, ఖలీల్‌నగర్, అమీన్‌పీర్ రోడ్, కడప సిటి, వై.ఎస్.ఆర్.కడప జిల్లా. మునుపటి చిరునామా డోర్ నెంబర్.11/182-2, కుమ్మరకుంట, కడప సిటి.

...పిటిషనర్

వర్సెస్

1. సయ్యద్ అన్సార్ అలీ, తండ్రి మహమ్మద్ అలీ, వయస్సు 31 సంIIరాలు, మహమ్మదీయ, వడ్డీ వ్యాపారం, డోర్ నెంబర్.11/226-2, కుమ్మరకుంట, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
2. మదుసూధన్ రెడ్డి, తండ్రి తెలియదు, వయస్సు 35 సంIIరాలు, హిందూ, వడ్డీ వ్యాపారం, డోర్ నెంబర్.3/650, వివేకానంద నగర్, కడప సిటి, వై.ఎస్.ఆర్ కడప జిల్లా.
3. షేక్ ఇఫ్తార్, తండ్రి తెలియదు, వయస్సు 37 సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారం మరియు భారత్ ట్రావెల్స్ పాలెంపాపయ్య వీధి, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
4. షేక్ మహమ్మద్, తండ్రి గబ్బార్, వయస్సు 37 సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారం, సాయిపేట, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
5. షేక్ ఖదీరూన్ భర్త తెలియదు, వయస్సు 40 సంIIరాలు, వ్యాపారం, డోర్ నెంబర్.11/170, కుమ్మరకుంట, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
6. పి.అక్తర్ తండ్రి తెలియదు, వయస్సు 55 సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారము, డోర్ నెం.11/183, కుమ్మరకుంట, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
7. ఎస్.కౌసర్ భర్త గౌస్ బాష, వయస్సు 40 సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారము, డోర్ నెం.11/776, కుమ్మరకుంట, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
8. ఎస్.రఫీ, తండ్రి ఫిహిల్మాన్, వయస్సు 40 సంIIరాలు, మహమ్మదీయ, వ్యాపారము, షాప్ నెంబర్.19, మద్రాస్ రోడ్, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.

...ప్రతివాదులు 1-8

పై కేసును అనగా ఐ.పి.నెం.6/2023ని పిటిషనర్ అయిన మహబూబ్ ఖాన్ రాజశ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, కడప నందు ప్రతివాదులపై పిటిషన్‌లోని "ఎ" షెడ్యూలు దాఖలా అప్పులు రూ.34,07,000/-లకు దివాళా దారునిగా నిర్ణయించమని దాఖలు చేస్తూ, తనకు తన కుటుంబానికి మీ నుండి హానీ ఉన్నదని తెలియజేసియున్నాడు. అందుచేత రాజశ్రీ కోర్టువారు ముందుగా దివాళా పిటిషన్ గురించి ప్రతివాదులకు పేపరు ప్రకటన ద్వారా జనరల్ నోటీసుగా ఉత్తర్వులు జారీ చేసి మీకు తెలియజేయమని ఆదేశించుతూ 16.03.2023కు వాయిదా వేసి, మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నచో పై తేదిన 10.30 ని.లకు రాజశ్రీ కోర్టు నందు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని వచ్చి తెలుపుకోవలెనని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి.వి.రమణారెడ్డి,
వాది తరపు వకీలు,
ఇంటి నెం.42/442-108-4, మొదటి అంతస్తు, సింహపురి కాలనీ, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా. సెల్ నెంబర్: 9985277601.

మహారాజశ్రీ గౌరవ ప్రథమ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప.

ఐ.పి.నెం. 5/2023

సోమా కిశోర్‌కుమార్ రెడ్డి, తండ్రి వెంకట నారపురెడ్డి, వయస్సు 40సంIIరాలు, హిందూ వ్యాపారము, డోర్ నెంబర్.42/895, మృత్యుంజయకుంట, చిన్నచౌకు, కడప సిటి, మునుపటి చిరునామా డోర్ నెంబర్.6/7ఎ, గంగిరెడ్డి పల్లి గ్రామం, వీరపునాయునిపల్లి మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

...పిటిషనర్

వర్సెస్

1. సోమా నారాయణరెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, వయస్సు 65 సంIIరాలు, హిందూ, వ్యాపారము, డోర్ నెంబర్.4/108, వివేకానందనగర్, కడప సిటి, మునుపటి చిరునామా డోర్ నెంబర్.6/7ఎ, గంగిరెడ్డిపల్లి గ్రామం, వీరపునాయునిపల్లి మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.
2. సోమా మహేశ్వర రెడ్డి, తండ్రి బయపురెడ్డి, వయస్సు 50 సంIIరాలు, హిందూ, వ్యాపారము, డోర్ నెంబర్.1/323, రాఘవేంద్రకాలనీ, కృష్ణదేవరాయ కాలనీ, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
3. సారెడ్డి శివప్రసాద్ రెడ్డి, తండ్రి గంగిరెడ్డి, వయస్సు 55 సంIIరాలు, హిందూ, వ్యవసాయము, డోర్ నెంబర్.1/314, వివేకానంద నగర్, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా.
4. సుధాకర్ బాబు, తండ్రి రమేష్, వయస్సు 45 సంIIరాలు, హిందూ, వ్యాపారం, డోర్ నెంబర్.1-31-34-సి, గాంధీనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రము.
5. కందికొండ రాణి భర్త సాయినాథ్, వయస్సు 30 సంIIరాలు, హిందూ, హౌస్‌వైఫ్, డోర్ నెంబర్.23-27-1, జ్యోతినగర్, రామచంద్రాపురం మండలం, మెదక్ జిల్లా, తెలంగాణా రాష్ట్రము.
6. కందికొండ సాయినాథ్, వయస్సు 30 సంIIరాలు, హిందూ, వ్యాపారం, డోర్‌నెంబర్.23-27-1, జ్యోతినగర్, రామచంద్రాపురం మండలం, మెదక్‌జిల్లా, తెలంగాణా రాష్ట్రము.

...ప్రతివాదులు 1-6

పై కేసును అనగా ఐ.పి.నెం.5/2023ని పిటిషనర్ అయిన సోమా కిశోర్‌కుమార్ రెడ్డి రాజశ్రీ గౌరవ ప్రథమ సీనియర్ సివిల్ జడ్జి, కడప నందు ప్రతివాదులపై పిటిషన్ లోని "ఎ" షెడ్యూలు దాఖలా అప్పులు రూ.72,00,000/-లకు దివాళా దారునిగా నిర్ణయించమని దాఖలు చేస్తూ, తనకు తన కుటుంబానికి మీ నుండి హానీ ఉన్నదని తెలియజేసియున్నాడు. అందుచేత రాజశ్రీ కోర్టువారు ముందుగా దివాళా పిటిషన్ గురించి ప్రతివాదులకు పేపరు ప్రకటన ద్వారా జనరల్ నోటీసుగా ఉత్తర్వులు జారీ చేసి మీకు తెలియజేయమని ఆదేశించుతూ 17.03.2023కు వాయిదా వేసి, మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నచో పై తేదిన 10.30 ని.లకు రాజశ్రీ కోర్టు నందు ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని వచ్చి తెలుపుకోవలెనని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి.వి.రమణారెడ్డి,
వాది తరపు వకీలు,
ఇంటి నెం.42/442-108-4, మొదటి అంతస్తు, సింహపురి కాలనీ, కడప సిటి, వైఎస్ఆర్ కడప జిల్లా. సెల్ నెంబర్: 9985277601.